# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 13 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 14-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## వనజీవికి కన్నీటి వీడ్కోలు

- కడసారి చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు
- నివాళులర్పించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి
- పార్థివదేహానికి అంజలి ఘటించిన ఖమ్మం డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్
- అధికారుల పర్యవేక్షణ.. కానరాని అధికార లాంఛనాలు

**ఖమ్మం, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హరిత ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్యకు ప్రకృతి ప్రేమికులు, గ్రామస్థులు, అధికారులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య.. శనివారం తెల్లవారుజామున ఆయన స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు రామయ్య అంత్యక్రియలు పూర్తిచేశారు. రామయ్య ఆఖరి మజిలీ పూర్తయ్యేవరకు ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల సందర్భంగా పాడె మోశారు. వనజీవి అంత్యక్రియలు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో


-మిగతా 2 లో

### సామాన్యులకు అర్థమయ్యేలా

# భూభారతి

## వందేళ్ల భూభారతి కనీసం శతాబ్ద కాలం ఉండేలా ప్లాన్

- నేడు పోర్టల్ ఆవిష్కరించనున్న సీఎం రేవంత్
- విశ్వసనీయ సంస్థకు నిర్వహణ బాధ్యతలు
- రివ్యూలో అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం






**హైదరాబాద్ ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భూభారతి తాత్కాలికంగా కాదని కనీసం 100 సంవత్సరాల పాటు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. భూభారతి అములు పై ఆదివారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగ సీఎం మాట్లాడుతూ .. భూభారతి పోర్టల్ ను నేడు ప్రజలకు అంకితం చేయబోతున్నట్లు తెలిపారు

-మిగతా 2 లో




## ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

- సుమీ నగరంపై బాలిస్టిక్ క్షిపణి దాడులు
- 34 మంది దుర్మరణం 117 మందికి గాయాలు

**కీవ్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలంటూ అమెరికా తీసుకొస్తున్న ఒత్తిడి రష్యాపై ఏమాత్రమూ పనిచేయటం లేదు. ఉక్రెయిన్ నగరాలే లక్ష్యంగా భీకరమైన క్షిపణి దాడులతో రష్యా విరుచుకుపడుతున్నది. తాజాగా ఉక్రెయిన్ ఈశాన్య ప్రాంతంలోని సుమీ నగరంపై రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. రష్యా జరిపిన అత్యంత భయానక క్షిపణి దాడిలో 34 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని, మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారని, మరో 117మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆదివారం

-మిగతా 2 లో



## భారత్ అమ్ముల పొదిలోకి లేజర్ వెపన్

- భారత అమ్ములపొదిలోకి చేరిన అత్యాధునిక అస్త్రం
- లేజర్ ఆయుధాన్ని అభివృద్ధి చేసిన డీఆర్‌డీవో
- 5 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం
- ఈ సాంకేతికత కలిగిన అగ్రదేశాల సరసన భారత్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారత అమ్ముల పొదిలోకి మరో అత్యాధునిక ఆయుధం చేరింది. విమానాలు, క్షిపణులు, డ్రోన్లను లేజర్ కిరణాల ద్వారా కూల్చివేసే 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను భారత్ విజయవంతంగా ప్రదర్శించింది. కర్నూలులో దీనిని పరీక్షించినట్టు డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) తెలిపింది. లక్షిత యూఏవీ, డ్రోన్లను లేజర్ డైరెక్టెడ్ వెపన్ (డీఈడబ్ల్యూ) ఎంకే- 2(ఏ)విజయవంతంగా ఛేదించిందని, నిఘా సెన్సార్లను డిజేబుల్ చేసిందని

-మిగతా 2 లో



### రేవంత్‌ను నమ్మి

## తెలంగాణ ఆగం

- తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ ఢిల్లీ పార్టీలకు లేదు
- ఇక ఎన్నిక ఏదైనా ఆ పార్టీలకు కర్రుకాల్చి వాత పెట్టాలె
- మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎండను సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన శ్రేణులు
- కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రేవంత్‌రెడ్డిలాంటి మోసపూరిత వ్యక్తిని నమ్మి తెలంగాణ రాష్ట్రం ఆగమైందని, రేవంత్‌లాంటి వారిని నమ్మితే ప్రజలకు గోల్డ్ కాదు కదా.. రోల్డ్ గోల్డ్ కూడా రాదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చెప్పిన

-మిగతా 2 లో

### ఈ నెల 19న 'వక్ఫ్'కు వ్యతిరేకంగా

## నిరసనలు చేస్తాం


- ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలోని హైదరాబాద్ లో కూడా ఈ నెల 19న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తామని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఆలిండియా ముస్లిం

-మిగతా 2 లో

## బాణాసంచా పేలుడు ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి..



**ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):-హైదరాబాద్** ఏపీలోని అనకాపల్లి బాణాసంచా పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాసపట్నంలో ఓ బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం భారీ పేలుడు జరిగిన విషయం

-మిగతా 2 లో

### అంబేదర్ ఆకాంక్షల మేరకు

# బీఆర్ఎస్ పాలన



- దళితబంధు సహా పలు పథకాల అమలు
- వాటిని నేటి ప్రభుత్వమూ కొనసాగించాలి
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** డాక్టర్ బీఆర్ అంబేదర్ ఆకాంక్షలకు అనుగుణంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని, దళితబంధు సహా అనే పథకాలను అమలు చేసి చూపిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. ఆ పథకాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని, అప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని సూచించారు. అంబేదర్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడికి కేసీఆర్ నివాళి అర్పించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

-మిగతా 2 లో

## నేటి నుంచి అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం

- క్యాబినెట్ సబ్ కమిటీ తుది సమావేశంలో నిర్ణయం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టా న్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, అందుకు సంబంధించిన జీవో ను జారీ చేయనున్నట్టు క్యాబినెట్ సబ్‌కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశానికి సంబంధించిన క్యాబినెట్ సబ్-కమిటీ తుది సమావేశాన్ని సచివాలయంలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు.చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కొనసాగిన సమావేశంలో ఉప కమిటీ వైస్ చైర్మన్, మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు సీతక, పొన్నం ప్రభాకర్, కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి షమీమ్ అక్తర్, ఎస్సీ

-మిగతా 2 లో

# బాణాసంచా పేలుడు ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి..

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 8 మంది మృతి చెందగా.. మరో ఏడుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటనలోనే ఐదుగురు చనిపోగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు విశాఖ కేజీహెచ్ వైద్యులు తెలిపారు. కాగా ఈ భారీ అగ్నిప్రమాదంపై ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అదేవిధంగా మృతుల కుటుంబాలకు పీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ.50 వేలు అందివ్వనున్నట్టు వెల్లడించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామని హోంమంత్రి అనిత తెలియజేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులను, వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# అంబేదర్ ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ పాలన

(మొదటి తరువాయి)



అంబేదర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం అమలుచేసిన పథకాలు.. పదేండ్ల కాలంలోనే సత్ఫలితాలనిచ్చాయని తెలిపారు. పరిపాలనలో అంబేదర్ స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ఆయన పేరు పెట్టుకున్నామని గుర్తుచేశారు. అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమాన వాటాకోసం, సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనీకుడని కొనియాడారు. ముందుచూపుతో రాజ్యాంగంలో అంబేదర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. భారతజాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించేందుకు, ప్రపంచంలో మరెకడాలేని విధంగా 125 అడుగుల అత్యంత ఎత్తయిన అంబేదర్ విగ్రహ రూపాన్ని రాష్ట్రంలో నిలుపుకున్నామని కేసీఆర్ గుర్తుచేశారు.

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

(మొదటి తరువాయి)

ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఒక సాధారణ నగరంపై రష్యా భయానకమైన క్షిపణిని ప్రయోగించింది. నివాస భవనాలు, విద్యా సంస్థలు, వీధుల్లోని కార్లు, నగరంలోని సాధారణ జీవితం అంతటినీ క్షిపణి దాడి దెబ్బతీసింది' అని జెలెన్స్కీ చెప్పారు. రష్యా చర్యను ఖండిస్తూ అమెరికా, యూరప్ గట్టిగా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుసుకున్న అమెరికా రాయబారి స్టీవ్ విన్కాఫ్ కీలక అంశాలపై చర్చలు జరిపారు. అయినప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా భీకరమైన మిస్సైల్‌తో దాడికి దిగటం గమనార్హం. రష్యాపై ఒత్తిడి తీసుకురాకుండా, శాంతి ఏర్పడదని జెలెన్స్కీ అన్నారు.

**భారతీయ ఫార్మా గిడ్డంగిపై రష్యా దాడి!**

ఉక్రెయిన్‌లోని కుసుంలో భారతీయ ఫార్మా కంపెనీకి చెందిన గిడ్డంగిపై రష్యా క్షిపణి దాడి చేసినట్టు ఉక్రెయిన్ శనివారం ఆరోపించింది. తమ దేశంలోని భారతీయ వ్యాపారాలపై రష్యా ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నట్టు భారత్‌లోని ఉక్రెయిన్ ఎంబసీ ఎక్స్ వేదికగా ఆరోపించింది. భారత్‌తో ప్రత్యేక స్నేహం అని ఒక పక్క చెబుతూ మరోపక్క భారత వ్యాపారాలపై రష్యా ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తోందని ఎంబసీ పేర్కొంది.

# రేవంత్‌ను నమ్మి తెలంగాణ ఆగం

(మొదటి తరువాయి)



అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ ఇచ్చిన అసంబద్ధ హామీలతో ప్రజల జీవితాలు సంక్షోభంలో పడ్డాయని వాపోయారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మల్కాజిగిరిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు. రెండు ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ వైఖరి ఒక్కటేనని, ఆ పార్టీలకు కావాల్సింది ఢిల్లీకి మూటలు పంపేవాళ్లే తప్ప తెలంగాణ ప్రజలు కాదని విమర్శించారు.మన ప్రజలకు నష్టం కలిగినా సరే.. ఢిల్లీకి మూటలు పంపి సీట్లు కాపాడుకునేటోళ్లే ఆ రెండు పార్టీలకు కావాలె' అని ఎద్దేవాచేశారు. 'ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ఆశ చూపింన్రు. కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ రూ.లక్ష ఇస్తే దానికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పింన్రు. మేం రూ.10 వేల రైతుబంధు ఇస్తే వారు 15 వేలు ఇస్తమన్నరు. రెండు వేల పింఛన్‌ను నాలుగు వేలు చేస్తమన్నరు. ఇట్ల వాళ్లు చెప్పిన మయామాటలు నమ్మి ఇవాళ రాష్ట్రం మొత్తం బాధ పడుతున్న పరిస్థితి ఉన్నది' అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి తప్ప ఎవరూ సంతోషంగా లేరని, చివరికి ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బాధపడుతున్నారని చెప్పారు. ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు.. కానీ పదేపదే మోసపోతే అది ప్రజల తప్పు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలవుతున్నా హైదరాబాద్‌లో ఒక్క అభివృద్ధి పనిని కూడా మొదలు పెట్టలేదు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉంటదా? ఎట్లుండె తెలంగాణ ఎట్లయిందో ఒక్కసారి ఆలోచించాలె. జీహెచ్ఎంసీ ఎన్నికలే కాదు.. ఎమ్మెల్యే, ఎంపీ.. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా తెలంగాణకు శ్రీరామ రక్షలాంటి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఏకోన్ముకంగా కదలాలె' అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్, బీజేపీలకు కర్రుకాల్చి వాత పెట్టాలని సూచించారు.

# సామాన్యులకు అర్ధమయ్యేలా భూభారతి

(మొదటి తరువాయి)

. సామాన్య రైతులకు సైతం అర్థమయ్యేలా భూభారతి వెబ్సైట్ రూపొందించాలని అధికారులకు సూచించారు. వెబ్సైట్ సైతం అత్యాధునికంగా ఉండాలని తెలిపారు. భద్రత పరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని సూచించారు భూభారతి నిర్వహణ విశ్వాసనీయ సంస్థకు అప్పగించాలని ఆదేశించారు.

**మొదట 3 మండలాల్లో**

ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్ ను రూపకల్పన చేసినట్లు ఇప్పటికే సీఎం తెలిపారు. పోర్టల్ పై ప్రతి మండలంలోనూ అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈనెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులకు సీఎం కీలక సూచనలు చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకోరానుంది . ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు . కాగా ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీసీఎల్ఏ 3 ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, సీఎం ఓఎస్డీ, రెవిన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ పాల్గొన్నారు

# నేటి నుంచి అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం

(మొదటి తరువాయి)

సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కమిషన్ సిఫారసుల అమలు మార్గదర్శకాలను కమిటీ సమీక్షించింది. అనంతరం సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధి విధానాలను వివరించే ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)ను అంబేదర్ జయంతిని పురస్కరించకుని సోమవారం జారీ చేస్తామని, మొదటి ప్రతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేస్తామని వెల్లడించారు. ఎస్సీ ఉప-వర్గీకరణను అమలుచేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలనూ నీరుగార్చబోమని, అన్నీ ఎస్సీ వర్గాల హకులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించామని వెల్లడించారు.

## వనజీవికి కన్నీటి వీడ్కోలు

(మొదటి తరువాయి)

జరిగినప్పటికీ అధికారిక లాంఛనాలతో మాత్రం జరగలేదు.

**రెడ్డిపల్లిలో అంతిమయాత్ర ప్రారంభం..**

అంత్యక్రియల్లో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటలకు రెడ్డిపల్లిలోని రామయ్య ఇంటి నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది. డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్ చివరిసారిగా రామయ్య పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి అంజలి ఘటించారు. అటవీశాఖ సిబ్బంది పరేడ్ అనంతరం అంతక్రియలు ముగిశాయి. రామయ్య అంత్యక్రియలు పూర్తయిన అనంతరం అక్కడి వైకుంఠధామంలో ఆయన అభిమానులు మొక్కలు నాటారు. ఆర్డీఓ నర్సింహారావు, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, ప్రముఖ సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

**సొమ్మసిల్లి పడిపోయిన జానకమ్మ..**

మరికాసేపట్లో వనజీవి అంతిమయాత్ర ప్రారంభం కాబోతున్న సమయంలో ఆయన సతీమణి జానకమ్మ ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో అక్కడే ఉన్న బంధువులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అక్కడే ఉన్న జిల్లా దవాఖానల సమన్వయకర్త డాక్టర్ రాజశేఖర్ జానకమ్మకు ప్రాథమిక వైద్యం అందించారు.

**మంత్రి పొంగులేటి నివాళి**

పద్మశ్రీ రామయ్య పార్థివదేహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, నీటిపారుదల, అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు తదితరులు రెడ్డిపల్లిలో అంజలి ఘటించారు.

# తెగిన తలను అతికించారు!

## మహిళ పుర్రెను వెన్నెముకతో కలిపిన అమెరికా వైద్యులు




**వాషింగ్టన్ ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రమాదవశాత్తు చేతి వేళ్లు లేదా కాలి వేళ్లు తెగిపడితే.. వాటిని తిరిగి శరీరానికి జత చేయటం (సర్జరీ ద్వారా) చాలా అరుదు. వైద్య పరంగా చాలా కష్టసాధ్యమైంది. అలాంటిది అమెరికన్ వైద్యులు, తెగిపోయిన ఓ మహిళ తలను.. తిరిగి అతికించారు! 37 శస్త్ర చికిత్సలు నిర్వహించి సదరు మహిళ పుర్రెను వెన్నెముకతో కలపటంలో అమెరికా వైద్యులు సక్సెస్ అయ్యారు. 'ద సన్' వార్తా కథనం ప్రకారం, ఇల్లినాయిస్‌కు చెందిన మేగాన్ కింగ్ తన 16వ ఏట (2005) ఓ ఫుట్‌బాల్ గేమ్‌లో తీవ్రంగా గాయపడిందిఒక్క ఏడాదిలో వైద్యులు ఆమెకు 30కిపైగా సర్జరీలు చేశారు. ఈ క్రమంలో 2016లో ఆమె తలభాగానికి వైద్యులు ఓ సర్జరీ చేశారు. పుర్రెను తలలో చేర్చేందుకు 'హ్యాలో బ్రేస్' అనే పరికరాన్ని స్క్రూలతో బిగించారు. ఆ తర్వాత ఈ స్క్రూను తొలగిస్తుండగా.. ఆమె పుర్రె మళ్లీ వెన్నెముక నుండి దాదాపు వేరుపడింది. దీనిని సాధారణంగా అంతర్గత శిరచ్ఛేధంగా పేర్కొంటారు. ఆమె పుర్రెను న్యూరో సర్జన్ చేతితో పట్టుకున్న సందర్భాలూ ఉన్నాయి. తిరిగి ఆమె పుర్రెను వెన్నెముకకు అమర్చడానికి అత్యవసర శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. మొత్తం 37 సర్జరీల తర్వాత 'స్పైనల్ ఫ్యుజన్' అనే ప్రక్రియ ద్వారా మేగాన్ పుర్రెను ఆమె వెన్నెముకకు శాశ్వతంగా అమర్చారు.

# భారత్ అమ్ముల పొదిలోకి లేజర్ వెపన్

(మొదటి తరువాయి)



వివరించింది. ఇది ఐదు కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను విజయవంతంగా నేలకూలుస్తుంది.రక్షణ రంగంలో ముఖ్యమైన మైలురాయిగా దీనిని అధికారులు పేర్కొన్నారు. ఈ ఆయుధంతో అగ్రదేశాల సరసన భారత్ చేరింది. ఇప్పటివరకు ఈ తరహా అత్యాధునిక ఆయుధాల సామర్థ్యం అమెరికా, చైనా, రష్యా, ఇజ్రాయెల్‌కు మాత్రమే ఉన్నది. కమ్యూనికేషన్ జామింగ్, శాటిలైట్ సిగ్నల్స్ నిలిపివేత సహా పలు ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలు దీనిలో ఉన్నాయని డీఆర్‌డీఓ చైర్మన్ కామత్ తెలిపారు. రోడ్డు, రైలు, గగనం, సముద్రం ఇలా ఎక్కడి నుంచైనా దీనిని ప్రయోగించవచ్చునని చెప్పారు. ఇది పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో తయారైందని వెల్లడించారు. 20 కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించే అత్యంత శక్తివంతమైన సూర్యా లేజర్ ఆయుధాన్ని ప్రస్తుతం డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు.

### ఈ నెల 19న 'వక్ఫ్'కు వ్యతిరేకంగా

# నిరసనలు చేస్తాం

(మొదటి తరువాయి)

పర్సనల్ లా బోర్డు ప్రతినిధులు .. హైదరాబాద్‌లో జరిగే నిరసనలో పాల్గొంటారని, వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికే బిల్లు తెచ్చారని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. అలాగే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుడిని సభ్యుడిగా ఎలా చేర్చుతారని, వక్ఫ్ అంటేనే నా దృష్టిలో ఓ ప్రార్థనా స్థలం అని అన్నారు. వక్ఫ్ బిల్లుపై ప్రధాని మోడీ మరోసారి ఆలోచించాలని ఓవైసీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టగా.. లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్రపతి ఆమోదం తో అది చట్టంగా మారింది. అయితే కేంద్రం తీసుకొచ్చిన ఈ వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఇప్పటికే కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు పంచాంగం 14/4/2025,సోమవారం



సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:04
సూర్యాస్తమయం: సాయంత్రం 6:28
తిథి
కృష్ణ పాడ్యమి: ఏప్రిల్ 13 ఉదయం 5:52 నుండి ఏప్రిల్ 14 ఉదయం 8:25 వరకు
కృష్ణ ద్వితీయ: ఏప్రిల్ 14 ఉదయం 8:25 నుండి ఏప్రిల్ 15 ఉదయం 10:55 వరకు
నక్షత్రం
స్వాతి: ఏప్రిల్ 13 రాత్రి 9:10 నుండి ఏప్రిల్ 15 అర్ధరాత్రి 12:13 వరకు
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహుకాలం: ఉదయం 7:37 నుండి 9:10 వరకు
యమగండం: ఉదయం 10:43 నుండి మధ్యాహ్నం 12:16 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:44 నుండి 1:33 వరకు, సాయంత్రం 3:11 నుండి 4:01 వరకు
వర్జ్యం: ఉదయం 6:30 నుండి 8:18 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:51 నుండి 12:41 వరకు
అమృతకాలం: మధ్యాహ్నం 2:18 నుండి 4:06 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:33 నుండి 5:21 వరకు

## దేశానికి ఆదర్శం సన్న బియ్యం పథకం

– టీపీసీసీ టాడీ టాపర్స్ డిపార్ట్మెంట్ కార్యదర్శి కొక్కొండ రాహుల్ గౌడ్.



**హైదరాబాద్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రజల కోసమే ఈ ప్రజా పాలన. పేద ప్రజల కోసం ఆలోచించే మనసున్న మహారాజు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఈ యొక్క మంచి పథకాన్ని ప్రారంభించడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పుణ్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని తెలంగాణ ప్రజలకు నెరవేరుస్తున్నారు. హామీలు ఇవ్వని పథకాలు సైతం అమలు చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి పాలనలో యాదాద్రి జిల్లాలలో దాదాపు 2,16,904 రేషన్ కార్డులకు సంబంధించిన 6,76,188, మంది లబ్ధిదారులున్నారని, వీటిల్లో 2,03,193, ఆహార భద్రత కార్డులు ఉండంగా 6,37,964, మంది లబ్ధిదారులకు. 13,711 అంతోత్యదయ ఆహార భద్రత కార్డులకు గాను 38,224 మందికి సన్న బియ్యం అందుతుందని ఆయన తెలిపారు.


## సాయి రెడ్డి చెరువు పునరుద్ధరణ,పూడికతీత పనులను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

–కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా సాయిరెడ్డి చెరువును అభివృద్ధి చేయనున్న సే ట్రీ సంస్థ



**కొత్తూర్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తూర్ మున్సిపాలిటీకి అతి సమీపంలో ఉన్న సాయిరెడ్డి చెరువు శిఖం మొత్తం 33 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో కొంత పట్ట భూమి ఉండగా, ప్రభుత్వభూమి 25 ఎకరాలకు పైగా ఉంటుంది. ఈ చెరువు కింద దాదాపు 30 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువు లోకి వర్షకాలంలో పై ప్రాంతాల నుంచి పాటు కాలువల ద్వారా వర్షపునీరు వచ్చి చేరుతుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా సాయిరెడ్డి చెరు వును అభివృద్ధి పరిచేందుకు బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న సే ట్రీ సంస్థ ముందుకు వచ్చింది. చెరువు పూడికతీతతో పాటు కట్ట నిర్మాణాన్ని సైతం చేపట్టనుంది. పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తున్న సేట్రీస్ సంస్థ సహకారంతో చేపట్టనున్న పునరుద్ధరణలో చెరువు ఉపరితలాన్ని 10 ఎకరాల నుంచి 33 ఎకరాలకు పెంచనున్నారు. సాయిరెడ్డి చెరువులో 300 మిలియన్ లీటర్ల నీటిని నింపేలా పనులను డిజైన్ చేశారు. ప్రస్తుతం బంజరుభూ మిగా మారిన చెరువు త్వరలో నీటితో కళకళలాడనుంది. ఈ కార్యక్రమంలో కొత్తూరు ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి పరీక్ష శిబిరం, రక్తదాన శిబిరం విజయవంతం





**మంచాల, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వి ఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం మరియు రక్తదాన శిబిరం ప్రజల నుండి విశేష స్పందన పొందింది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో గ్రామస్థుల ఆరోగ్య సంరక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని కలిగించింది. ఈ సందర్భంగా 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, 100 మందికి పైగా కంటి పరీక్షలు చేయించారు. వారిలో 20 మందికి శస్త్రచికిత్స అవసరం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ పరీక్షలు మరియు సేవలు పూర్తిగా ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఎస్. రెడ్డి, సంఘం బ్లడ్ బ్యాంక్ వైద్యులు, ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి సమగ్ర సమన్వయంతో పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్ పంది రమేష్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, కాగజ్ గట్ మాజీ సర్పంచులు పంది అండాలు, వెంకటేష్, కందుకూరి జగన్, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొండమడుగు మాజీ ఎంపీటీసీ కుమారుడి వాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి




**భువనగిరి, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొండమడుగు గ్రామ మాజీ ఎంపీటీసీ దేశం బాలమని ముత్యాలు గౌడ్ కుమారుడు భాను ప్రకాష్ గౌడ్ , మోక్షితల వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పటోళ్ల శ్యామ్ గౌడ్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ వేడుకలో మాజీ సర్పంచ్ లతా రాజేష్ , వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రంగ గోపాల్ గౌడ్, దేశం శ్రీనివాస్ గౌడ్, చంద్రగాని కొండల్ గౌడ్, ఎరుకల బిక్షపతి గౌడ్, దేశం శ్రీకాంత్ గౌడ్, బండమీది శ్రీరాం గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, దేశం విజయ్ గౌడ్, పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణానికి అంబేద్కర్ దిశానిర్దేశకుడు

–పెరుమాండ్ల సురేష్, తలకొండపల్లి యువ నాయకుడు




**తలకొండపల్లి, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ ప్రకటనలో తెలిపారు "విద్య, సమానత్వం, న్యాయం అనే శాశ్వత విలువలపై దేశాన్ని గమనింపజేసిన మహామేధావి అంబేద్కర్. ఆయన ఆలోచనలు కేవలం రాజ్యాంగ రూపకల్పనకే పరిమితం కాకుండా, సమాజం ప్రతి శ్రేణికి మార్గదర్శకంగా నిలిచాయి. అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యే మార్గమని నమ్మిన అంబేద్కర్ జీవితమంతా స్ఫూర్తిదాయకం," అని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో యువత ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలల నుంచి యువతకు అంబేద్కర్ ఆలోచనలపై అవగాహన పెంపొందేలా చేయాలని సూచించారు. సమాజంలో అన్ని వర్గాలకు సమానంగా అవకాశాలు కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం

ప్రారంబించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్ నగర్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షాద్ నగర్ పట్టణంలోని ఆర్టిసి కాలనీ లో నూతన గా ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ సందర్భంగా యాజమాన్యం ఆహ్వానం మేరకు స్కూల్ ని ప్రారంభించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ యువ నాయకులు బి.ఎస్ సుధీర్,మరియు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట రమణ,యాజమాన్యం మరియు యువ నాయకులు దినేష్ సాగర్,సుధీర్, చంద్రశేఖర్,నిజాం,మల్లేష్, అజ్జు,అన్వారీ రాజు,మరియు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి



**వెల్దండ ఏప్రిల్ 13ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేడు జయంతి సందర్భంగా బిజెపి పార్టీ పిలుపుమేరకు జాతీయ రహదారిపై జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లో జు ఆచారి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి క్యాండిల్స్ వెలిగించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి బిజెపి మండల అధ్యక్షులు కురిమిద్ద యాదగిరి మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్ రామస్వామి రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణారెడ్డి తంబాల్ యాదవ్ శ్రీశైలం శ్రీనివాస్ రెడ్డి పాండు కొండల్ రవికుమార్ దేవేందర్ సూద కుమార్ గెలవయ్య రాజు ఉమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్లోక ది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంజనాశ్రీకి ఉత్తమ నాయకురాలిగా అవార్డు




**(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఎల్బీనగర్ ప్రతినిధి**
టైం టు గ్రో మీడియా అసోసియేషన్ విత్ తెలంగాణ రాష్ట్రం నిర్వహించిన ఏ డు లీడర్ అవార్డ్ ప్రోగ్రామ్ లో విశేష సేవలు అందించినందుకు గాను శ్లోక ది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఈడీ వి.అంజనాశ్రీకి ఉత్తమ నాయకురాలిగా ప్రకటిస్తూ అవార్డును అందజేశారు. ఈ అవార్డు తనకు రావడం గర్వకారణమని అంజనాశ్రీ తెలిపారు.

## అగ్నిమాపకకేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్ లో గల అగ్నిమాపక కేంద్రాన్ని కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీల చేశారు . రికార్డులను పరిశీలించి సిబ్బందిని వారు చేస్తున్న సహాయక చర్యలను అభినందించారు అదేవిధంగా ఈ వేసవి కాలంలో జరిగే ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు . అగ్నిమాపక యంత్రం పనితీరును పరిశీలించారు ఈ వేసవి కాలంలో ఎక్కడైనా ప్రమాదం జరిగితే వెంటనే 101 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, స్థానిక నాయకులు ఆనంద్ కుమార్, జిల్లేల రాములు మరియు పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) రామన్నపేట ప్రతినిధి**
రామన్నపేట మండల కేంద్రంలో శ్రీ హిందూ జూనియర్ (బైపిసి) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీ హిందూ జూనియర్ కళాశాలలో బైపిసి 2009 నుండి 2011 సంవత్సరం లో కలసి చదివిన బైపీసి చదివిన విద్యార్థులు అంత కలసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండేట్ పనకంటి భాస్కర్ రావు,వెంకటేష్, దేవేందర్ రావు,సయ్యద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపు





**షాద్ నగర్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 మరియు 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు ఆదివారం నాడు షాద్నగర్ పట్టణంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం శ్రీను ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్స్ విడుదల చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు ఎలాంటి పనిలో భద్రత లేకుండా పోయిందని ప్రమాదవశాత్తు కిందపడి చనిపోయిన అంగవైకల్యం చెందిన ఆదుకునే నాధుడే లేకుండా పోయారని ఆయన ఆవేదన చెందారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది వలస కార్మికులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ నిర్మాణరంగంలో పనిచేస్తున్న వీరికి సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా బహుళ అంతస్తులలో పనులు చేయిస్తూ అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని వలస కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్ బహుళ నిర్మాణ కంపెనీల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.
వలస కార్మికులతో పనిచేస్తున్న కంపెనీలు ప్రమాదాలకు గురై కార్మికులు చనిపోతే ఎలాంటి నష్టపరిహారాలు ఇవ్వకుండా రాత్రికి రాత్రి వారి సొంత స్థలాలకు తరలించి ఎలాంటి ఎక్స్ గ్రేషియా ఇవ్వడం లేదని ఆయన వాపోయారు. అలాంటి కంపెనీలపైన రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని పర్వతాలు తెలిపారు
షాద్నగర్ నియోజకవర్గ పరిధిలో నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని ఏఐటియుసి జిల్లా జిల్లా కార్యదర్శి ఎం శ్రీను అన్నారు గతంలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు చనిపోతే వారికి న్యాయం చేయాలని పోరాడి ఎక్స్ గ్రేషియా ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఏప్రిల్ 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ రంగంలో ఎదురైతున్న సమస్యల మీద చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ప్రవీణ్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి పిలుపునిస్తామని ఆయన తెలిపారు. ఈ మహాసభల విజయవంతానికి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం శ్రీను నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రబాబు సిపిఐ మండల కార్యదర్శి లింగం నాయక్ గోవింద నాయక్ గడ్డం జంగయ్య నాయకులు రమేష్ రాజు నాయక్ శంకర్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ జిల్లా కార్యదర్శి ఆకాష్ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం తదితరులు పాల్గొన్నారు.


## సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండిద్దాం కల్తీ లేని ఆహారాన్ని తిందాం.



**కల్వకుర్తి, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ఎం.ఆర్.ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత కృష్ణవేణి కళాశాల భవనం లో కౌసల్యరామా సేంద్రియ వ్యవసాయ కేంద్రాన్ని ఎద్మ వేణుగోపాల్ రెడ్డి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి హాజరై,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేసి,పండించిన పంటలను రైతులే పండించి,కల్తీ లేని పంటలను కొనుగోలు చేస్తున్న వేణు గోపాల్ రెడ్డిని అభినందించారు కౌసల్యరామా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి ద్వారా కల్తీ లేని కూరగాయలు,పండ్లు,చిరు ధాన్యాలు,గో ఆధారిత ఉత్పత్తులను పట్టణంలోని ప్రజలు కొనుగోలు చేసి,ఆరోగ్యానికి మంచి బాట వేసుకోవాలని కోరారు.కల్తీ లేని ఆహారాన్ని తీసుకొని,రైతు శ్రేయస్సుకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఎలాంటి కల్తీ లేకుండా నాణ్యమైన భోజనం తీసుకునేలా ప్రతీ ఒక్కరూ ఆరోగ్య అలవాట్లను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శేఖర్ గౌడ్,ప్రతాప్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,శశాంక్,మధు,వీరెడ్డి మధు,భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27న చలో వరంగల్ రజతోత్సవ వేడుకల సభను జయప్రదం చేయాలి

### -మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ గుర్క జైపాల్ యాదవ్



**కడ్తాల్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ నెల 27న వరంగల్ ఎలుకతుర్తి X రోడ్ లో నిర్వహించ తలపెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలోనీ మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్లు మున్సిపాలిటీ, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. ఈనెల 27న మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా చలో వరంగల్ బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జర్పుల దశరథ్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, పరమేష్, లచ్చిరాం నాయక్, వీరయ్య, విజితా రెడ్డి, లాయక్ అలీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# 'నీలగిరి ఎక్స్ ప్రెస్' కథనంపై స్పందించిన యాదగిరిగుట్ట ఆర్టీసీ యాజమాన్యం

**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఎఫెక్ట్**

**బీబీనగర్,ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీబీనగర్ మండల పరిధిలో ఇందిరమ్మ కాలనీ,అన్నంపట్ల గ్రామాల్లో బస్సులు లేకపోవడంతో విద్యార్థులు, కూలీలు, ఉద్యోగులు మరియు ఇతర ప్రయాణీకులు తమ అవసరాల కోసం ప్రయాణాలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం బస్సుల సంఖ్యను తగ్గించడమే కాకుండా, కొన్ని బస్సు సర్వీసులను కూడా రద్దు చేస్తోంది, దీనివల్ల ప్రజలకు మరింత ఇబ్బంది కలుగుతోంది. అని శనివారం నీలగిరి ఎక్స్ ప్రెస్ -దినపత్రిక ఓ కథనం ప్రచురించింది దానిపై స్పందించిన యాదగిరిగుట్ట ఆర్టీసీ యాజమాన్యం నేటి నుండి బస్సును ప్రారంభించనున్నట్లు తెలిపారు.



ఆర్టీసీ సర్వీసు లేదు..
ప్రైవేటు వాహనాలు రావు
- బీబీనగర్ మండలంలో గిరిజన గ్రామాలలో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల జాడే లేదు.
- ఆర్టీసీ సర్వీసు లేక విద్యార్థుల,కూలీల తిప్పలు
ఇందిరమ్మ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ప్రయాణీకులు
బీబీనగర్,ఏప్రిల్ 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

## బిజెపి బస్తిబాట కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర సహా కోశాధికారి ఓ.శ్రీనివాస్ రెడ్డి



**అంబర్ పేట్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ బాగ్ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి బస్తిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర సహా కోశాధికారి ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 6వ తేదీ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా బతుకమ్మ కుంట, సాయి మధుర నగర్ లలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని ప్రజలు వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని అధికారుల స్థాయిలో పరిష్కమయ్యే సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కొరకు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్ ఆధ్వర్యంలో బిజెపి బస్తి బాట కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజెపి నాయకులు పి గోవర్ధన్ రెడ్డి, జి.మల్లేష్, ఈఎస్ ధనుంజయ, ఎడెల్లి అజయ్ కుమార్, నాగరాజు చారి, బాలకృష్ణ గౌడ్, మధుసూదన్ రావు, మురళి, నరేందర్, రామ్ రెడ్డి, బి.శివకుమార్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, ఎల్ శ్రీనివాస్, రఘు చారి, యాదగిరి, పులి సాయి, ట్రావెల్స్ శ్రీనివాస్, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం కరెంటు స్తంభం



**వెల్దండ,ఏప్రిల్ 13( నీలగిరి ఎక్స్ప్రెస్ )**
వెల్దండ మండల కేంద్రంలో 2 వార్డులో రహదారి కి అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ పోలు స్తంభాన్ని కరెంట్ అధికారులు చూసి చూడనట్టుగా వహరిస్తుండడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది అధికారులు కరెంటు పోల్ తొలగించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అదేవిధంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కనుక అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు పోల్ ను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు మండల కేంద్రంలో స్తంభాలు నాటిన వైర్లు మాత్రం గుంజడం లేదు ఇష్టానుసారంగా వ్యవధిస్తుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు ఈ వార్తపై స్పందించి. అధికారులు.తగు చర్యలు తీసుకోవాలని వెల్దండ ప్రజలు కోరుతున్నారు.

# పెళ్లికాని ప్రసాదుల సంఖ్య ఆందోళనకరం

– నరేశ్ దండు





**హైదరాబాద్, ఏప్రిల్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
"ఒక్కో సమస్యకు పరిష్కారం కనిపెట్టే ప్రభుత్వాలు, పెళ్లి కావడం లేదన్న సమస్యపై మాత్రం నిశ్చలంగా ఉన్నాయి. ఇది వ్యక్తిగతమైన విషయం కాదే, సమాజపు స్థిరతకు సంబంధించిన అంశం. పెళ్లి కావడం లేదని వేలాది యువకులు మానసిక ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని సామాజిక విశ్లేషకుడు నరేశ్ దండు వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ
– "రోడ్లు లేవు అంటే కొండలు పిండి వేయవచ్చు. నీళ్లు లేవు అంటే సముద్రాన్ని చిలికవచ్చు. కరెంట్ లేకపోతే సూర్యునిపై సోలార్ పలకలు పెట్టవచ్చు. కానీ పెళ్లి చేసుకోవడానికి పిల్లే దొరకడం లేదంటే, అది ఎవ్వరూ తేల్చలేని సమస్యగా మారింది" అన్నారు.

**రేషియో అసమతుల్యత, కుల పరిమితులు –పెళ్లికి అడ్డు**

"ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో లక్షల్లో పెళ్లికాని యువకులు ఉన్నారు. రేషియో అసమానత, చదువుకున్న అమ్మాయిల పెళ్లిపై మారిన దృక్పథం, కుల పరిమితులు, ఆస్తుల–జీతాల అంచనాలు ఇవన్నీ కలిసి యువత పెళ్లికి దూరమవడానికి కారణాలు. పిల్లలు తమ స్థిరత వచ్చేదాకా పెళ్లికి ఆలస్యం చేయడం, తల్లిదండ్రులు కుల పరిమితులను పక్కన పెట్టకపోవడం, వరకట్నంపై పెనుగులాడే అంచనాలు ఇవన్నీ సామాజిక సమస్యల్లోకి మారాయి" అని నరేశ్ తెలిపారు.

**కులాంతర వివాహాల ప్రోత్సాహానికి ప్రభుత్వ నజరానా అవసరం**

"ఇప్పటికైనా ప్రభుత్వం కులాంతర వివాహాలకు మద్దతుగా స్పష్టమైన నజరానా పథకాలు ప్రవేశపెట్టాలి. పిల్లలు లేక పెళ్లికాని ప్రసాదులుగా మిగిలిపోతున్న యువతను గుర్తించి, వారికి మానసిక, ఆర్థిక, సామాజిక దిశల్లో మద్దతు ఇవ్వాలి. ఇది కేవలం పెళ్లి సమస్య కాదు, వచ్చే తరాల జనాభా, సామాజిక సమతుల్యానికి సంబంధించిన మౌలిక అంశం" అని నరేశ్ దండు పేర్కొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సాగుతున్న తెలంగాణ రైతు మహోత్సవం 2025





**హైదరాబాద్,13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తెలంగాణ రైతు మహోత్సవం 2025 మూడో రోజు నిర్వహణ జరుగుతున్నదే. సుదూర ప్రాంతాల నుండి వందలాది మంది రైతులు తమ ఉత్సాహంతో మహోత్సవంలో హాజరై, హైదరాబాద్ నగరం నుండి వచ్చిన ప్రజలూ ఈ వేడుకల్లో తన అభిమానం నింపుతున్నారు. వివరాలు తెలుసుకొనేందుకు వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి నేర్పున తీసుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన రైతుల వివరాలు, సాగుచేసే పంటల సమాచారం, వాతావరణ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు గురించి ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో ప్రతి ఏకకంలో రెండు లక్షల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్, 'రైతు భరోసా' మరియు 'ఆత్మీయ భరోసా' వంటి పథకాలను ముఖ్యంగా అమలు చేస్తున్నట్టు చైర్మన్ గారి సందర్శనలో తెలిసింది. భూసార పరీక్షల ఫలితాలను ఆధారంగా పంటల సాగుదల చేపట్టవలసి, వాణిజ్య పంటల కంటే ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపితే రైతులకు ఉత్తమ స్థాయి లాభాలు అందుతాయని సూచించారు.



పురుగుమందులు, రసాయనాల వాడకాన్ని తగ్గించి పంటలను సేంద్రీయ పద్ధతుల్లో సాగుదల పై విశేష ప్రాముఖ్యతను చాటారు. మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పాలనా దృష్టిలో రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. రైతుల సమస్యల దృష్ట్యా?? చేసిన పథకాల్లో ప్రభుత్వం రైతులకు ప్రాముఖ్యాన్ని అందిస్తూ, సమస్య పరిష్కారంలో ముందంజ వేస్తోన్నదని ఆయన అభిప్రాయం. ఈ విధంగా, తెలంగాణ రైతు మహోత్సవం 2025 ద్వారా రైతు సంక్షేమ మార్గంలో ప్రభుత్వ, శాఖ, రైతు కమిషన్ మరియు ప్రజల సమగ్ర సహకారం నిరంతరం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం అవుతోంది.

## వేపూర్‌లో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి, ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని వేపూరు గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ శాంతి సందేశం గడపగడపకు వెళ్లి వివరించే" పాదయాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవింపబడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తమ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు హృదయపూర్వకంగా చొల్లారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరుగుతూ, గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి కరపత్రాల రూపంలో, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము రాజ్యాంగాన్ని ఎలా అనిచి వేస్తుందో వివరిస్తూ పాదయాత్ర సాగింది. పాత కొన్ని సంవత్సరాలు జరగని బిసి కులగలను నిర్వహించిన ఘనతను, అలాగే రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన ఎస్సీ వర్గీకరణ బిల్లుతో కూడిన విజయగాధను, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికే సంబంధింపజేసి, ఈ సందేశం పాదయాత్రలో ప్రతిపాదించబడింది. కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఈ పాదయాత్రలో ఉన్నత వైఖరితో, దేశంలో బిజెపి ప్రభుత్వము మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానిస్తున్నట్టు, అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నట్టు తీవ్రంగా విమర్శిస్తూ, వెంటనే భవిష్యత్తులో తగిన గుణపాఠం ఇవ్వనున్నామని తెలపాడు. ఆయా మాటలను గ్రామంలోని ప్రతి గడపగడపకు కూడా వినిపిస్తూ, గట్టి విమర్శలతో కూడిన పాదయాత్ర కొనసాగింది.

## క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్) పటాన్ చేరు ప్రతినిధి**
క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎం ఐ జీ కీ చెందిన బాడీ బిల్డర్ కె. శ్రీనివాస్ ఇటీవల ముంబైలో నిర్వహించిన నాచురల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు.

## పెంచికల్ దిన్నె గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.



**నేరేడుచర్ల ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో (ఎం జి ఎన్ఆర్ఈజీఎస్.) ఫండ్స్ ద్వారా 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య తాళ్లు రవి తో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెంచికల్ దిన్నె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు , మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య , కొంజేటి జ్యోతి బాబు , వల్లంశెట్ల కృష్ణయ్య , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు , వల్లంశెట్ల అప్పారావు , వల్లంశెట్ల మట్టపల్లి రావు , కట్టా సుధాకర్ , కట్ట సాయి , సిరికొండ రామకృష్ణ , కోడి రెక్క పవన్ , గోపి ,సావిత్రి , ఇంద్రపల్లి సైదులు , మండల నాగేశ్వరరావు , పెండెం హరిబాబు , పగిడి పీరయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని చేతన హైస్కూల్లో 2003–2004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వారికి పాఠ్యాంశాలను బోధించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసి వారు చెప్పిన పాఠాలు ఈరోజు మేము ఈ స్థాయిలో ఉండడానికి కారణమని అన్నారు. అదేవిధంగా అప్పటి రోజుల్లోని ఆనంద సన్నివేశాలను చిన్ని చిన్ని సరదా విషయాలను గుర్తుచేసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందంలో తెలియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదేండ్ల బాలికపై హత్యాచారం..

**-ఎన్‌కౌంటర్‌లో నిందితుడు హతం**



**బెంగళూరు, ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో దారుణం చోటుచేసుకుంది. ఐదేండ్ల బాలికను ఎత్తుకెళ్లిన ఓ కిరాతకుడు, ఆ పసిపాపై లైంగికదాడికి ప్రయత్నించటమేగాక, అత్యంత కర్కశకంగా గొంతు నులిమి చంపేశాడు. ఈ ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి పోలీసులు నిందితుడ్ని గుర్తించారు.అతడిని పట్టుకునే ప్రయత్నంలో, పోలీసు కాల్పులు జరుపగా నిందితుడు హతమయ్యాడు. నిందితుడు రితేశ్ కుమార్ బీహార్‌లోని పాట్నాకు చెందినవాడిగా పోలీసులు వెల్లడించారు. హుబ్బిళిలోని అశోక్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకున్నది. పోలీసులు ఉన్నతాధికారి వెల్లడించిన వివరాల ప్రకారం, పనిమనిషి 5 ఏండ్ల కూతురుపై రితేశ్‌కుమార్ లైంగికదాడికి యత్నించాడు. బాలిక అరుపులతో గొంతు నులిమి పారిపోయాడు.

# గ్రూప్-1 ఫలితాల్లో గోల్‌మాల్ వాస్తవమే

**-విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తే ఆధారాలిచ్చేందుకు సిద్ధం**
**-సమాధానం చెప్పలేకే టీజీపీఎస్సీ పరువు నష్టం దావా వేసింది**
**-టీపీసీసీలా మారిపోయిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**
**-కేసులకు భయపడేదిలేదు.. పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదు**
**-బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి స్పష్టీకరణ**



**హైదరాబాద్, ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రూప్-1 ఫలితాల్లో అవతవకలు జరిగింది ముమ్మాటికీ వాస్తవమేనని, రాజ్యాంగబద్ధ సంస్థ అయిన టీజీపీఎస్సీ తనపై పరువునష్టం దావా వేస్తామని నోటీసుల పేరిట బెదిరింపులకు దిగడం దారుణమని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. నోటీసులకు మూడు రోజుల్లో దీటుగా సమాధానమిస్తా.. అంతేగాని ఎట్టిపరిస్థితుల్లో క్షమాపణ చెప్పేదిలేదని తేల్చిచెప్పారు. తన ఆరోపణలు తప్పని టీజీపీఎస్సీ భావిస్తే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆధారాలు అందించి అక్రమాలు రుజువుచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు.దేశ చరిత్రలోనే ఓ చట్టబద్ధ సంస్థ ఓ వ్యక్తి భావప్రకటన స్వేచ్ఛను కాలరాసేందుకు పూనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణభవన్‌లో రాకేశ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే టీజీపీఎస్సీ ఇజ్జత్ దావాతో భయపెట్టాలని చూస్తున్నదని మండిపడ్డారు. టీజీపీఎస్సీ తీరు చూస్తుంటే టీపీసీసీగా మారిందనే అనుమానం కలుగుతున్నదని విమర్శించారు. 'వ్యక్తుల భావ ప్రకటన స్వేచ్ఛను హరించే హక్కు సర్వీసు కమిషన్‌కు ఎక్కడిది? నేను మాట్లాడితేనే పరువుపోయిందా? అదేమైనా కోర్టా? తన మాదిరిగా ఫిర్యాదు చేసిన అభ్యర్థులపై కేసులు పెడతారా? కథనాలు రాసిన పత్రికలపై పరువు నష్టం దావా వేస్తారా?' అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిషన్‌పై ఆరోపణలు చేయలేదా..? అని నిలదీశారు. కమిషన్ తాటాకు చప్పుళ్లు, ఉడుత ఊపులకు భయపడేది లేదని, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా బరిగీసి కొట్లాడుతామని పునరుద్ఘాటించారు.

# అమెరికాలో మిస్టరీ టవర్!

**ఏలియన్స్‌పై పరిశోధన కోసమే!?**



**లాస్‌వెగాస్:ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమెరికాలోని నెవడాలో గల అత్యంత రహస్య ఏరియా 51 మిలిటరీ బేస్‌లో త్రికోణ ఆకారంలోని వింతైన నిర్మాణాన్ని గూగుల్ ఎర్త్‌లో ఇటీవల గుర్తించారు. పొడవైన నీడను కలిగి ఉన్న ఈ టవర్ నిర్మాణ ఉద్దేశంపై అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలటరీ బేస్‌లో ఉన్న ఈ నిర్మాణం లాస్ వెగాస్‌కు 130 కిలోమీటర్ల దూరంలో ఉంది.గూగుల్ మ్యాప్స్‌లో ఈ నిర్మాణాన్ని వీక్షించవచ్చు. రహస్య సైనిక స్థావరంలో ఉన్న ఈ నిర్మాణాన్ని గ్రహాంతర కార్యకలాపాలకు లేదా గ్రహాంతర జీవులపై పరిశోధనల కోసం నిర్మించి ఉండొచ్చని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీని కార్యకలాపాలను చాలా ఏండ్ల నుంచి అమెరికా రహస్యంగా ఉంచడంతో అందులో జరిగే పనులపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# తప్పిపోయి.. పాక్ సరిహద్దులో తేలి

**ఏపీ వ్యక్తిని కుటుంబంతో కలిపిన బీఎస్ఎఫ్**



**జమ్మూ, ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మూడు నెలల క్రితం ఇంటి నుంచి తప్పిపోయి అంతర్జాతీయ సరిహద్దు వద్ద దిక్కుతోచక తిరుగుతున్న ఏపీ వ్యక్తిని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించింది. తూర్పు గోదావరి జిల్లాలోని నేలటూరుకు చెందిన వెంకటరావు (50) అనే వ్యక్తి మూడు నెలల క్రితం కనిపించకుండా పోయారు. ఈ క్రమంలోనే జమ్మూలోని అక్నూర్-పాక్ సరిహద్దుల్లో సంచరిస్తుండగా, మార్చి 31న అతడిని బీఎస్ఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, అతను పూర్తి వివరాలు చెప్పలేక పోయాడు.అయితే అతడిచ్చిన కొన్ని వివరాలతో అతడు ఏపీకి చెందిన వాడని, తప్పిపోయినట్టు గుర్తించి, మిగతా శాఖల సహాయంతో అతడి స్వస్థలాన్ని కనుగొన్నారు. ఎట్టకేలకు ఈ నెల 11న వెంకటరావును అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బీఎస్ఎఫ్‌కు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


# ప్రపంచంలోనే ఎత్తయిన వంతెన

**2,400 కోట్లతో నిర్మించిన చైనా**
**-ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ కంటే 200 మీటర్ల అధిక ఎత్తు**
**-గంట ప్రయాణం నిమిషంలో పూర్తి**



**బీజింగ్, ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అద్భుత నిర్మాణాలతో ప్రపంచాన్ని అబ్బురపరుస్తున్న చైనా త్వరలో మరో ఇంజినీరింగ్ అద్భుతాన్ని ఆవిష్కరించనున్నది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన హువాజియాంగ్ గ్రాండ్ కాన్యన్ బ్రిడ్జిని ఈ జూన్‌లో ప్రారంభించనున్నది. గుయ్‌ఝౌలోని బీపన్ నదిపై 2,050 అడుగుల ఎత్తులో ఈ వంతెనను నిర్మించారు. రెండు మైళ్ల పొడవైన ఈ వంతెన ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని ఈఫిల్ టవర్ కంటే 200 మీటర్లు ఎత్తుగా ఉంటుంది. 2022లో ప్రారంభమైన ఈ వంతెన నిర్మాణం మూడేండ్లలో పూర్తయింది. అందుకు 216 మిలియన్ పౌండ్లు (దాదాపు రూ.2,427 కోట్లు) ఖర్చయింది.ఈ వంతెన నిర్మాణానికి దాదాపు 22 వేల మెట్రిక్ టన్నుల ఉక్కును వినియోగించారు. ఇది మూడు ఈఫిల్ టవర్లకు సమానం. గతంలో హువాజియాంగ్ లోయ చుట్టూ తిరిగి వచ్చేందుకు గంట సమయం పట్టేదని, ఇప్పుడు ఈ వంతెన నిర్మాణంతో ఆ ప్రయాణం నిమిషంలోనే పూర్తవుతుందని చైనా అధికారులు చెప్తున్నారు. చైనా ఇంజినీరింగ్ సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడంతో పాటు గుయ్‌ఝౌను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా మార్చాలన్న లక్ష్య సాధనకు ఈ సూపర్ ప్రాజెక్టు ఊతమిస్తుందని చైనా రాజకీయవేత్త జాంగ్ షెంగ్లిన్ తెలిపారు.

# శత్రు సైనికులను 'గే'లుగా మార్చే బాంబు!



**వాషింగ్టన్ ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శత్రు సైనికులు ఒకరిపట్ల మరొకరు ఆకర్షితులై, స్వలింగ సంపర్కులు (గే)గా మారేలా చేసే రసాయనిక బాంబును తయారు చేసేందుకు అమెరికన్ వాయు సేన గతంలో ప్రతిపాదించింది. మిలిటరీకి చెందిన రైట్ ల్యాబొరేటరీ 1994లో ఈ ప్రణాళికను రచించింది. ప్రాణాంతకం కాని ఆయుధాల అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా ఇటువంటి ఆలోచనలు చేసింది.యాంటీ బయలాజికల్ వెపన్స్ ఆర్గనైజేషన్ సన్‌షైన్ ప్రాజెక్టు ఈ వివరాలను బయటపెట్టింది. రసాయనాలతో కూడిన ఈ బాంబు గురించి సమీక్షించాలని సైంటిఫిక్ రివ్యూ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌ను 2002లో పెంటగాన్ కోరినట్లు ఈ డాక్యుమెంట్ వెల్లడించింది. ఇదే కాకుండా, ఈగలు, ఎలుకలు, ఇతర పురుగులు రెచ్చిపోయి సైనికులను కరిచేలా చేయడంబీ దుర్వాసన వచ్చే సెంటును శత్రు సైనికులపై జల్లడం వంటి ఆలోచనలపై కూడా చర్చ జరిగిందని తెలిపింది.

# ఎస్ఎల్‌బీసీ మూతపడే ప్రమాదం

**-మంత్రుల చేతగానితనమే కారణం**
**-మంత్రుల కమీషన్ల కక్కుర్తితో రైతాంగానికి తీరని నష్టం**
**-బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో జగదీశ్‌రెడ్డి**

**నీలగిరి, ఏప్రిల్ 13 ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రుల చేతకాని తనం కారణంగా ఎస్ఎల్‌బీసీని శాశ్వతంగా మూసివేసే కుట్ర జరుగుతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం ఆదివారం నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నల్లగొండ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులకు ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసే దమ్ములేదని విమర్శించారు. ప్రమాదం జరిగి 50 రోజులైనా అందులో చిక్కుకున్న వారిని ఇంతవరకు బయటకు తేలేకపోయారని దుయ్యబట్టారు. జిల్లాలో నీళ్లు లేక పంటలు ఎండిపోయిన రైతులకు ధైర్యం చెప్పే సోయి మంత్రులు, నాయకులకు లేదని మండిపడ్డారు.కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మలా మారిందని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డివి మాటలు తప్ప చేతలు లేవని ఆరోపించారు. కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేసినా కొన్ని చోట్ల ఇంకా ప్రారంభం కాలేదని



అన్నారు. ఇంతటి దుర్మార్గపు ప్రభుత్వానికి రైతుల బాధలు కన్పించడం లేదని మండిపడ్డారు. జిల్లాకు చెందిన ఆ ఇద్దరు మంత్రులు చేతకాని తనం, కమీషన్ల కక్కుర్తి వల్లే రైతులపై మిల్లర్లు, దళారులు దాడులకు దిగుతున్నారని తెలిపారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌ను ఇంకా ఎన్ని రోజులు భరించాలి అంటూ ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు ధైర్యంగా ఉన్నారని, రైతుబంధుతో పెట్టుబడి, పండిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ప్రజలు, రైతాంగాన్ని ఏకం చేసి పోరాటాలపై మళ్లించాలని సూచించారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రజలు పండుగలా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చకిలం అనిల్‌కుమార్, కటికం సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌ను వీడిన 8.61 లక్షల మంది అఫ్గాన్ శరణార్థులు

**ఇస్లామాబాద్ ఏప్రిల్ 13: (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పాకిస్థాన్‌లోని అఫ్గానిస్థాన్ శరణార్థులను స్వదేశానికి పంపించే కార్యక్రమంలో రెండో దశ ఈ నెల 1 నుంచి ప్రారంభమైంది.ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 2023 సెప్టెంబరు 15 నుంచి 2025 ఏప్రిల్ 5 వరకు 8,61,763 మంది అఫ్గాన్ శరణార్థులు పాకిస్థాన్ నుంచి వెళ్లిపోయారు. దాదాపు 5 లక్షల మంది ఖైబర్ పఖ్తుంఖ్వాలోని రెండు మార్గాల గుండా వెళ్లిపోయారు.